



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 26 ఏప్రిల్ 2025 పేజీలు 8

# కుట్టు మిషన్ల పంపిణీ అభినందనీయం





## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :పేద ప్రజలకు అండగా ఉంటూ పేద కుటుంబాల మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉచితంగా కుట్టు శిక్షణ కార్యక్రమం చేపట్టడంతో పాటు శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్ లను అందించడం అభినందనీయమని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కెపిహెచ్బి కాలనీ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఆలయ చైర్మెన్ చెరుకు కుమారస్వామి ఆధ్వర్యంలో సెల్ వెల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుబ్బారావు సహకారంతో నిర్వహించిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి మహిళలు కుట్టు శిక్షణ కార్యక్రమంలో కుట్టిన పలు వస్త్రాలను, నూతన డిజైన్ డ్రెస్ లను పరిశీలించారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు, మిషన్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుమారస్వామి , సుబ్బారావు అందిస్తున్న సేవలను అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, మిషన్ల పంపిణీ కార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు ఆరువేల మందికి కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్నామని, నేర్చుకున్న వారికి ఉచితంగా మిషన్లను కూడా అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని మహిళలందరికి ఉపయోగపడేలా సుమారు నాలుగువేల గజాల స్థలాన్ని కూడా ఎంపిక చేసి కేటాయింపుకు కలెక్టర్ కు లేక రాయడం జరిగిందన్నారు. స్థలం కేటాయింపు జరిగితే మహిళకు మంచి భవనం నిర్మించి అందులోనే మహిళా బ్యాంక్ కూడా ఏర్పాటు చేసి పలు ఉపాధి శిక్షణ కార్యక్రమాలను అందించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. దురదృష్ట వశాత్తు బీఆర్ఎస్ ప్రభుత్వం రాలేదని, ఇప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తప్పకుండా స్థలాన్ని కేటాయించి మహిళలకు భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు బొడ్ల గోపాల కృష్ణ, కృష్ణమూర్తి, స్థానిక నాయకుడు కచిన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గొంతుక బీఆర్ఎస్

## - బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి, మేజర్‌న్యూస్‌ః ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆవిర్భవించిన పార్టీ బీఆర్ఎస్ అని, తెలంగాణ ప్రజల గొంతుకై నిత్యం పోరాటాలు చేస్తూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీగా బీఆర్ఎస్ అవతరించిందని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. రేపు వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరగనున్న "ఛలో వరంగల్" 25వ రజతోత్సవ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు చెందిన కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాళ్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షపై మన నాయకులు, పెద్దలు కేసీఆర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధనతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి 2001లో టీఆర్ఎస్ పార్టీని స్థాపించారని, పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎన్నో అవమానాలను తట్టుకుంటూ తెలంగాణ వాణిని వినిపిస్తూ తెలంగాణ ప్రజల గొంతుకై పాలకులతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ అని అన్నారు. స్వరాష్ట్రాన్ని సాధించిన 10 ఏళ్లలోనే అభివృద్ధి, సంక్షేమాలతో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అభివృద్ధి చేసి సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి భారీ భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లేలా అందరం సమన్వయం చేసుకుంటూ బయలుదేరి వెళ్లి ఛలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ డిప్యూటీ మేయర్, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిదులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఛలో వరంగల్‌ను విజయవంతం చేయాలి

## కార్యకర్తలకు కార్పొరేటర్ దేదీప్య పిలుపు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: బీఆర్ఎస్ పార్టీ 25వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించబోయే ఛలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం మధురానగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఛలో వరంగల్ కార్యక్రమానికి డివిజన్ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని కోరారు. సమావేశంలో పార్టీ నేతలు విజయ్, శ్యామ్‌రావు, వేణుగోపాల్, అంబటి రామకృష్ణ, ఆంజనేయులు యాదవ్, సత్యనారాయణ, పవన్ ముదిరాజ్, గజ్జల బాలక్రిష్ణ, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## హెచ్,ఎన్.ఈ.డబ్ల్యు. పోలీసు సిబ్బందికి

# ప్రశంసా పత్రాలను అందజేసిన సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసు సిబ్బంది అత్యుత్తమ ప్రతిభను గుర్తించి,నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ శుక్రవారం బషీర్‌బాగ్‌లోని నగర పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా వారికి ప్రశంసా పత్రాలను ,నగదు బహుమతినిఅందజేసి, అభినందించారు. హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు టీమ్-1 ఇన్‌స్పెక్టర్ జి.ఎస్. డేనియల్ శాంతికుమార్,టీమ్-2 ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్‌లు మాదక ద్రవ్యాల రంగంలో ప్రశంసనీయమైన కృషి చేసినందుకుగాను వారితోపాటు మరో 80 మంది సంబంధిత టీమ్ సభ్యులకు అవార్డులను అందజేశారు. నగరంలో నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అంకితభావం, నగరంలో డ్రగ్స్ వ్యాపారాన్ని ఏదుర్కొవడంతో వారి పోషించిన కీలకపాత్రను,అధికారులు ఎంతో నైపుణ్యంతో కూడిన ధర్యాప్తు పద్ధతులను అవలంభించి,చట్టానికి లోబడి పనిచేసినందుకు వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో నార్కోటిక్ డ్రగ్స్‌చట్టంకింద ముగ్గురు ప్రధాన డ్రగ్ కింగ్ పిన్‌లను అరెస్టు చేయడంతోపాటు 36 కేసులను విజయవంతంగా పరిష్కరించినందుకు ,వారి ఆసాధారణ పనితీరు,ఉన్నతస్థాయి వృత్తి నైపుణ్యం,కృషికి శక్తివంతమైన నిదర్శనం అని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ బృందంలోని సభ్యులకు ప్రత్యేకంగా ప్రశంసా పత్రాలను,నగ దు రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర, అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావుతోపాటు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

# స్వీయ రాజకీయ ఆస్తిత్వమే శ్రీరామ రక్ష : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : గులాబీ జెండా తెలంగాణ ప్రజలకు అండ అని, తెలంగాణ రాష్ట్రానికి అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పటికైనా స్వీయ రాజకీయ ఆస్తిత్వమే శ్రీరామ రక్ష అని శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా ఈనెల 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, శంభీపూర్ క్రిష్ణ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన, వార్డులలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వచ్ఛందంగా లక్షలాదగా తరలి వెళ్దామని, మన ఇంటి పార్టీ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రాన్ని సాధించుకున్న పార్టీ, ఇంటింటికి ఒక్కొక్కరుగా బయలుదేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని కోరారు. రాష్ట్ర సాధన కోసం పుట్టి తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధికై అహర్నిశలు పోరాడుతున్న ఏకైక పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని, బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు 25 ఏళ్ళ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను, ఆటుపోట్లను ఎదుర్కొని నేడు తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని అయన అన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: జమ్ము కాశ్మీర్ పహల్గామ్ లో పాకిస్థాన్ పిరిగకిపంద చర్యగా హిందువుల పై ఉగ్రదాడి నిరసనగా, చనిపోయిన భారతీయులకు నివాళు లు అర్పించారు. అనంతరం మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మన్సూరాబాద్ డివిజన్ ఎంఈ రెడ్డి ఫంక్షన్ హాల్ నుంచి సహారా రోడ్డు వివేకానంద మార్గ్ వరకు డివిజన్ పలు కాలనీల సంక్షేమ నాయకులు, దేశభక్తులు, సీనియర్ సిటిజన్స్, మహిళలు, యువతి, యువకులు మువ్వన్నెల జెండాలతో పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొని పాకిస్థాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్వచ్ఛందంగా కొవ్వొత్తుల నిరసన ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.

# పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

▶▶ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ సలాం ఆజాద్

▶▶ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ జానీపాష

మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25) : కాశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని ముస్లిం పెద్దలతో పాటు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ సలాం ఆజాద్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ జానీపాష ఖండించారు. పహల్గాం ఘటనకు నిరసనగా శుక్రవారం ఆరుట్లలో నల్ల బ్యాడ్జీలు ధరించి, ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన యాత్రికుల ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ సలాం ఆజాద్, ఎండీ జానీపాష మాట్లాడుతూ.. జమ్ము కాశ్మీర్‌లో పర్యటించడానికి వెళ్లిన సందర్శకులను ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ ప్రజల్ని కలచివేసిందన్నారు. కాశ్మీర్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమైన చర్య అని దీన్ని ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు. మతం పేరుతో ఉగ్రవాద దాడులకు పాల్పడే వారిని క్షమించరాదని కఠినంగా శిక్షించాలని అన్నారు. జరిగిన సంఘటనకు కొంత మంది మతోన్మాదులు మతం రంగు పులిమి ప్రజల మధ్య ఐక్యతను చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని దీన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఉగ్రవాదులను అడ్డుకొని తమ ప్రాణాలను అర్పించిన యువకుడు ముస్లిం అని , చనిపోయిన వారిలో హిందువులతో పాటు, క్రైస్తవులు,



ముస్లింలు కూడా ఉన్నారని వారందరూ భారతీయులు అనే విషయాన్ని మనం గుర్తించుకోవాలన్నారు. ఏ మత ఉన్మాదమైనా దేశానికి ప్రపంచానికి ప్రమాదమని తెలిపారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు జిలానిమియా, ఎండీ బాబుమియా, ఎండీ సలీం, జహంగీర్, ఇర్ఫాన్, ఆమేర్, ఆజీమ్, ఫయాజ్, ఖాజాపాషా, ఎండీ అజ్మత్‌ఖాన్, జాపార్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ భారత ఐక్యతను దెబ్బతీసే కుట్ర మానుకోవాలి

▶▶ భారత దేశం కోసం ప్రతీ పౌరుడు సైనికుడై పోరాటం చేస్తారు

▶▶ పాకిస్తాన్ కి దమ్ముంటే నేరుగా తమతో పోరాడాలి




శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25) : భారతదేశ ఐక్యతను దెబ్బతీసే కుట్ర కుటిల ప్రయత్నాలు పాకిస్తాన్ మానుకోవాలని శంషాబాద్ మాజీ కౌన్సిలర్లు జహంగీర్ ఖాన్, మస్రత్తాతాజ్ బాబా, నసీరుద్దీన్, హజారుద్దీన్ లు అన్నారు. కాశ్మీర్ లోని పహల్గావ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శంషాబాద్ పట్టణంలో ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్తాన్ భారతీయ ముస్లింలను అమానించే విధంగా వుంది భారత దేశంలో అన్ని వర్గాల ప్రజలు సమానంగా సోదర భావంతో జీవిస్తున్నారు. కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడి




పిరికిపంద చర్య మా సోదరుపై జరిగింది దాడి అమానుషం దీనికి మా జేఏసీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పాకిస్తాన్ దమ్ముంటే మాతో నేరుగా పోరాడు దమ్మేంటో చూపిస్తామని ఈ సందర్భంగా జహంగీర్ ఖాన్, తాజ్బాబా, నసీరుద్దీన్, హజారుద్దీన్ లు డిమాండ్ చేశారు. భారతదేశంలో ప్రజలు ఒక్క కేక వేస్తే నిమిషాల్లో పాకిస్తాన్ చరిత్రలో లేకుండా పోతోందని అన్నారు.

# భారాస ఛలో వరంగల్ విజయవంతం కోసం సైకత శిల్పం

### పూరీ తీరాన సైకత శిల్పం ఏర్పాటు చేయించిన రవీందర్ యాదవ్




చందానగర్,మేజర్ న్యూస్ : భారాస రజతోత్సవ సభను వియవంతం చేయాలని కోరుతూ శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించారు. ఒడిశాలోని పూరీ సముద్ర తీరం చెంత ఛలో వరంగల్ సభకు సంబంధించిన వివరాలను సైకత శిల్పంలో పేర్కొన్నారు. సైకత శిల్పంలో తెలంగాణ మ్యాప్ తో పాటుగా అందులో కేసీఆర్ చిత్రాన్ని, 25 ఏళ్ల ప్రస్థానంకు సంబంధించి కేసీఆర్ నాయకత్వంలో చేసిన సర్వీస్, కమిట్ మెంట్, తెలంగాణ ప్రోగ్రెస్ ను తెలుపుతూ అందులో పేర్కొన్నారు. పార్టీ ఏర్పాటు జరిగి 25 ఏళ్ల సందర్భంగా నిర్వహిస్తున్న సభకు పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు తరలి రావాలని చెబుతూ రవీందర్ యాదవ్ ఈ సైకత శిల్పాని పూరీ తీరాన గీయించినట్లుగా ఆయన తెలిపారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద భారాస నిర్వహించే సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. చరిత్రలో నిలిచే సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని రవీందర్ యాదవ్ ప్రతి ఒక్కరిని కోరారు. భారాస అధినేత కేసీఆర్ మీద ఉన్న అభిమానంతో తాను పూరీ వెళ్లి సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించానని రవీందర్ యాదవ్ అన్నారు. ఇంటికి ఒకరు గులాబీ సైన్యంలా కదలాలి అని, తెలంగాణ సత్తా చాటాలని సూచించారు.

## ఇంటర్ ఫస్టియర్ స్టేట్ టాపర్లకు కాలేజీ యాజమాన్యం సన్మానం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఆరస్తు జూనియర్ కాలేజీ విద్యార్థులను అధ్యాపకులు, యాజమాన్యం ఘనంగా సత్కరించారు. శుక్రవారం బంజారాహిల్స్ రోడ్ నెం 10లో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటర్ కాలేజీ స్థాపించిన తొలి ఏడాదే రాష్ట్ర స్థాయిలో తమ విద్యార్థులు ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందని కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య బ్రహ్మేంద్ర తెలిపారు. సీఈసీ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను మునీబ్ అనే విద్యార్థి 494 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. బైపీసీ, ఎంపీసీలలో సైతం టాప్-10లో నాలుగు ర్యాంకులు సాధించినట్లు వారు వెల్లడించారు. సీఈసీలో 450 మార్కులకు పైగా 11 మంది విద్యార్థులు సాధించినట్లు ఆరస్టు కాలేజీ చైర్మన్ ఎండి. రఫి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

## ఈసీఐఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్- 2025 డైరీ ఆవిష్కరించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



కాప్రా, మేజర్ న్యూస్: మీర్ పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్క్ లో ఈసీఐఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్- 2025 ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. డివిజన్కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ముఖ్యఅతిథిగా హజరై ప డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అమరులైన కె.ప్రమీల గోవర్ధన్ కి, జమ్మూకాశ్మీర్ దారుణకాండలో అమరులైన హిందువులకు సంతాపం ప్రకటించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీల సంక్షేమ సంఘం నాయకులు ప్రతాపరెడ్డి, మల్లేష్ గౌడ్, పి.వీరభద్రరావు, రామశర్మ, చైర్మన్ షేక్ లాల్, వైస్ చైర్మన్ నర్సింగరావు, కోఆర్డినేటర్ చిట్టిబాబు, కన్వీనర్ బేతి పాండు, కోశాధికారి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ మంజ్రేకర్‌తో వినూత్నంగా సఫోలా మసాలా ఓట్స్ ప్రచారం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ క్రికెట్ సీజన్‌ను అవకాశంగా మలుచుకుంటూ, మారికో లిమిటెడ్ సఫోలా మసాలా ఓట్స్ వినూత్న ప్రచారంతో ప్రజల్లోకి ముందుకొచ్చింది. యంగ్ ఇండియా అభిరుచులకు అనుగుణంగా స్నాక్స్ పై కొత్త అభిప్రాయాన్ని రూపొందించేందుకు ఈ ప్రచారం రూపొందించబడింది. ఆరోగ్యాన్ని పక్కనపెట్టకుండా, రుచికి ప్రాధాన్యం ఇస్తూ సరదా మేళవించిన ఈ ప్రచార చిత్రం, సఫోలా బ్రాండ్‌కు కొత్త శక్తిని అందించింది. ప్రఖ్యాత క్రికెట్ వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ నటించిన ఈ ప్రకటనలో అతని గత వ్యాఖ్యాన శైలిని వినోదాత్మకంగా గుర్తు చేస్తూ, మసాలా ఫ్లేవర్‌కి ప్రాధాన్యతనిచ్చే మళి చురుకైన సందేశాన్ని అందించారు. ఇంటర్వ్యూయర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూనే, మసాలా చక్లీలు తింటూ, "కొంచెం మసాలా ఉండాల్సిందే కదా..." అని మంజ్రేకర్ చెప్పిన డైలాగ్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. అంతేకాకుండా, సఫోలా మసాలా ఓట్స్‌ను అందిస్తూ "సర్... మసాలా చాహియే తో యే లో" అనే మాటతో ప్రచార చిత్రం ముగిసింది. వినియోగదారుల జీవనశైలిలో వేగం పెరుగుతున్న ఈ రోజుల్లో, పోషణతో కూడిన తేలికపాటి స్నాక్స్ కోసం చూసే వారి కోసం సఫోలా మసాలా ఓట్స్ సరైన ఎంపికగా నిలుస్తున్నాయి. ప్రయాణాల్లో, ఉద్యోగాలలో బిజీగా ఉండే యువతకు సమయం ఉండదు గనుక, అందుబాటులో ఉండే ఆరోగ్యకరమైన, రుచికరమైన ఎంపిక అవసరం అవుతుంది. ఇందుకు అనుగుణంగా సఫోలా మసాలా ఓట్స్‌ను గో-టు స్నాక్‌గా మార్చాలనే లక్ష్యంతో ఈ ప్రచారం రూపొందించబడింది.

ములెన్ లింటాస్ రూపొందించిన ఈ ప్రకటన, పాడ్‌కాస్ట్-స్టైల్ ఇంటర్వ్యూ సెట్టింగ్‌లో చిత్రీకరించబడింది. మంజ్రేకర్ తన వ్యాఖ్యానాలలో చేసిన కొన్ని ఘాటైన వ్యాఖ్యలను చమత్కారంగా ప్రస్తావిస్తూ, సాఫీగా మసాలా ఓట్స్‌కి లింక్ చేస్తూ కథను ముందుకు తీసుకెళ్లారు. ఈ ప్రకటనను జియోహాట్‌స్టార్‌తో పాటు వివిధ డిజిటల్ మాధ్యమాల్లో ప్రసారం చేస్తున్నారు. సఫోలా మసాలా ఓట్స్ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపజేస్తూ, తాజా గౌర్మెట్ రుచులతో మార్కెట్లోకి తీసుకువచ్చారు. వీటిలోని బోల్డ్ ఫ్లేవర్స్ వినియోగదారుల స్నాకింగ్ అనుభవాన్ని కొత్తగా మలుస్తున్నాయి. కప్పు ఫార్మాట్‌లో అందుబాటులోకి వచ్చిన ఈ కొత్త స్నాక్స్, తక్కువ సమయంలో తినదగిన ఆరోగ్యవంతమైన ఎంపికగా నిలుస్తున్నాయి. ఈ ప్రచారానికి సంబంధించి మారికో ఇండియా కోర్ బిజినెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆశిష్ గౌపాల్ మాట్లాడుతూ, "సఫోలా ఎప్పుడూ స్మార్ట్ ఎంపికల పట్ల నిబద్ధంగా ఉంది. యువతతో అనుబంధం పెంచుకునే దిశగా మేం కథనాన్ని మలచుకున్నాం. క్రికెట్ సీజన్‌ను హాస్యంతో మేళవించి, ఆరోగ్యకరమైన స్నాక్స్ అవసరాన్ని చర్చకు తీసుకువచ్చాం. సంజయ్ మంజ్రేకర్ ద్వారా బ్రాండ్‌కు కావాల్సిన ఫెమిలియారిటీ, ఎడ్జ్ వచ్చింది" అన్నారు. ఈ ప్రకటన వెనుక ఉన్న సృజనాత్మకతను వివరించిన ములెన్ లింటాస్ చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ రామ్ కోబెన్, మంజ్రేకర్ పాత వ్యాఖ్యలనే ప్రచారంలో వినోదాత్మకంగా వినిపించామని తెలిపారు. అలాగే, సోషల్ పంగా క్రియేటివ్ హెడ్ కేత్కి కరండికర్ మాట్లాడుతూ, "మసాలా రుచి గురించి మేము మాట్లాడినంత వేగంగా, వినియోగదారుల స్క్రీన్ నుంచి స్పూన్‌కి ప్రయాణం జరిగేలా ప్లానింగ్ చేశాం" అన్నారు.

క్రికెట్ సీజన్‌ను ఓ అవకాశంగా మలుచుకుని, వినియోగదారుల మదిలో సఫోలా మసాలా ఓట్స్‌ను బలోపేతం చేయడంలో ఈ ప్రచారం ముఖ్యపాత్ర పోషిస్తోందని మాడిసన్ మీడియా అల్ట్రా సి ఓ ఓ జోలీన్ ఫెర్నాండెజ్ తెలిపారు. రెండు సంవత్సరాలుగా క్రికెట్‌కు అనుబంధంగా ప్రచారాలు నిర్వహించటం ద్వారా బ్రాండ్‌కు స్థిరత్వాన్ని తీసుకొచ్చినట్టు వెల్లడించారు. ఇక మారికో లిమిటెడ్ గురించి చెప్పాలంటే, ఇది భారతదేశపు ప్రముఖ వినియోగ వస్తువుల కంపెనీలలో ఒకటి. పారాచూట్, సఫోలా, లివోన్, బియర్డో, ట్రూ ఎలిమెంట్స్ తదితర బ్రాండ్లతో దేశవ్యాప్తంగా లక్షలాది ప్రజలకు చేరువై ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మారికో ప్రపంచవ్యాప్తంగా యు ఎస్ డి 1.2 బిలియన్ల టర్నోవర్‌ను సాధించింది. ఈ ప్రచారం ద్వారా సఫోలా మసాలా ఓట్స్ యువతకు మరింత చేరువ అవుతూ, ఆరోగ్యకరమైన, రుచికరమైన స్నాక్స్‌ను ప్రోత్సహించే ప్రయత్నాన్ని కొనసాగిస్తోంది.

# శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీలో కొవ్వొత్తుల ర్యాలీ




కాప్రా, మేజర్ న్యూస్: జమ్ము కాశ్మీర్ లోని పెహల్గామ్ లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా కాప్రా శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ ప్రధాన చౌరస్తా వద్ద శుక్రవారం కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రదాడిలో అసువులు బాసిన పర్యాటకులకు అశ్రు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రదాడి మత విద్వేషాలు రెచ్చగొట్టడం ప్రధాన కారణంగా కనిపిస్తుందని, ఇలాంటి సమయంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని, అమాయకులు బలి కాకూండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు ఠాగూర్, చంద్రమౌళి, శంకర్రావు, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రవాద దాడి హేయమైన చర్య : శివకుమార్



కొండాపూర్, మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని తెలంగాణ ఉద్యమకారులు, బీజేపీ సీనియర్ నాయకులు శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని అన్నారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి, దేశ శాంతి భద్రతలను భంగ పరిచే విదంగా ఉందని అన్నారు. బాధితులకు తగిన న్యాయం జరిగే విదంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు శివకుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# దేశం కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా పోరాడాలి : కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు






కూకట్ పల్లి మేజర్ న్యూస్, దేశం కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా పోరాడాలి అని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. జమ్ము కాశ్మీర్ పహల్గము లో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని నిరసనగా వినాయక పార్క్ వివేకానంద నగర్ కాలనీ నుండి వివేకానంద విగ్రహం వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు స్థానిక నాయకులు ప్రజలతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అది కేవలం ఉత్తర భారతంలో జరిగిన సంఘటన కాదని అది ప్రతి భారతీయుడి గుండెను చీల్చిన దారుణమని అన్నారు. మన దేశంలో మతపరమైన శాంతిని, మానవతా విలువలను తుడిచిపెట్టాలని కోరే ఈ ఉగ్రశక్తులు, అమాయక ప్రజలె లక్ష్యంగా దాడి చేసి అల్లరిలు సృష్టించె కుట్రతో పనిచేస్తున్నాయనీ అన్నారు. పహల్గామ్ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారికి కేవలం సానుభూతి చూపడం సరిపోదనీ మనం జవాబు దారులుగా మారాలనీ ఉగ్రవాదానికి మన సమాధానం ఐక్యతనీ మతభేదాలు లేకుండా మనం ఒక భారతీయులమని నిలబడాలన్నారు. దేశ శత్రువులకు మన బలం అర్థం అవుతుందనీ అన్నారు. కొవ్వొత్తులు కేవలం వెలుగులు కాదు అవి భయాన్ని దహించే అగ్ని కావాలనీ అన్నారు. ఉగ్ర దాడులు ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలనే సంకల్పంతో మనం ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, రౌతు మోహన్ రావు, బి. కరుణాకర్ రావు, కె.వి. రావు, శ్రీధర్ రావు, వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, మాధవరం రఘు, పల్లపు బాబు, కొండల్ రావు, తీగల కృష్ణారావు, అనిల్ కుమార్, మల్లేష్, నవీన్ చారి, జి అనిల్ కుమార్, విద్యాసాగర్, యశ్వంత్, మాధవి రెడ్డి, రాధా, లక్ష్మీకాంతమ్మ, శైలజ, అవనిక, తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పాదయాత్ర




కాప్రా, మేజర్ న్యూస్: మలేరియా నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ కోరారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్కిల్ ఎంటమాలజీ, శానిటేషన్ విభాగాల ఆధ్వర్యంలో మలేరియా నిర్మూలన కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను ప్లకార్డులు ప్రదర్శిస్తూ సర్కిల్ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించారు సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో మలేరియా నిర్మూలన కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. దోమ కాటు ద్వారా మలేరియా ఎలా సంక్రమిస్తుందో వివరించారు. మస్కిటో లార్వాను చూపిస్తూ అనాఫిలిస్ మస్కిటో ద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతున్నదని వివరించారు. కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి. రమేష్ మాట్లాడుతూ లార్వా నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మలేరియా నిర్మూలన కోసం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ సుదర్శన్, ఎంటమాలజీ, శానిటేషన్, సూపర్వైజర్లు ఎంట మాలజీ శానిటేషన్ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# లింగోజిగూడ కార్పొరేటర్‌పై పిఎస్‌లో ఫిర్యాదు




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి పై శుక్రవారం బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో టూరిస్ట్ లపై జరిగిన ఉగ్రదారులు అనే పద్యంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కార్పొరేటర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉగ్రదాడిలో టూరిస్టులు శ్రమించిన బాధలో దేశం అంతా ఉంటే, కాంగ్రెస్ కార్పొరేటర్ దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి కార్పొరేటర్ అంటూ మార్ఫం చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో పెడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళ్లెం రవీందర్ రెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, నాయకులు బండారి భాస్కర్, గంగాని శ్రీను, శ్రీధర్ గౌడ్, రఘు గౌడ్, సాయిరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ పాకిస్తాన్ నీకు తగిన బుద్ధి చెబుతాం

## కాశ్మీర్-పహల్గామ్ ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించిన జర్నలిస్టులు






వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: కాశ్మీర్‌లోని పహల్గావ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని జూబ్లీహిల్స్ నియోజకవర్గ జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులర్పిస్తూ నియోజకవర్గంలోని వెంగళరావునగర్ డివిజన్ కృష్ణకాంత్ పార్కు వద్ద శుక్రవారం సాయంత్రం వారు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దాడిలో మరిణించిన వారికోసం శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ పహల్గామ్‌లో జరిగిన దాడికి భారత ప్రభుత్వం ప్రతీకారం తీర్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దాడి వెనక పాకిస్తాన్ హస్తం ఉందని ఇంటలిజెన్స్ వర్గాలు వెల్లడిస్తున్న నేపథ్యంలో పాకిస్తాన్ తన బుద్ధిని మార్చుకోవడం లేదని, భారత్‌లో అది తరచూ మారణ హోమం సాగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భారత ప్రజలందరూ ఏకమై తమ ఐకమత్యాన్ని చాటాలని, భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు, ఉగ్రవాదులకు తగిన మూల్యం ముట్టజెప్పేవరకు విశ్రమించవద్దని కోరారు. కార్యక్రమంలో పలువురు మహిళలు కూడా స్వచ్ఛంధంగా పాల్గొని జర్నలిస్టుల ర్యాలీకి సంఘీభావం ప్రకటించారు. వారు మాట్లాడుతూ అమాయకులైన పర్యాటకులపై దాడిచేసిన ముష్కర మూకలను ఊరికే వదలిపెట్టకూడదని, వారికి అంతకు అంతా రుచి చూపించాలని భారత సైన్యాన్ని కోరారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్నవారు " హిందుస్తాన్ జిందాబాద్, పాకిస్థాన్ ముర్దాబాద్, ఆవాజ్‌దో హమ్ ఏక్హై, భారత్ మాతాకీ జై" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, స్థానిక ప్రజలు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**శేరిలింగంపల్లి సీనియర్ నేత గుర్ల తిరుమలేష్**



మియాపూర్,మేజర్ న్యూస్ : ఈ నెల 27 వరంగల్ జిల్లా కేంద్రం గా బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలనీ శేరిలింగంపల్లి నియోజక వర్గం బిఆర్ఎస్పార్టీ శ్రేణులకు ఆ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ నేత గుర్ల తిరుమలేష్ విజ్ఞప్తి చేశారు. 2001లో ప్రారంభమైన ఉద్యమ పార్టీ పద్నాలుగేళ్ల పోరాట ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వేలాది మంది ఉద్యమ కారులకు దిశా నిర్దేశం చేసిన తెలంగాణ బాపు కేసీఆర్ వ్యూహం చతురత, రాజకీయ ఎత్తుగడలతో తెలంగాణ రాష్ట్ర ప్రజల కళ సాకారం చేసిన సవ్యసాచి కేసీఆర్ చరిత్ర ను ఎవరు ప్రజల హృదయాలలో నుంచి చెరిపి వేయాలని చూసిన చెరగని చరిత్ర అని ఆయన తెలిపారు. అలాగే తొమ్మిదిన్నర ఏళ్ల బి ఆర్ ఎస్ పాలన ప్రజారంజకమైన పాలనను అందించిన ఘనత కూడా కేసీఆర్ ది అని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు కేసీఆర్ కు ఉన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీ కి లేదని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో అమలు కానీ ఆరు గ్యారంటీ పథకాల ఆశ చూపి అధికారంలోకి వచ్చి నేడు ప్రజల దృష్టిలో పలుచన అయ్యిందని ఎద్దేవా చేశారు. పల్లె నుండి విశ్వనగరం కూడా కేసీఆర్ పాలనే కావాలని అంటున్న అశేష మైన ప్రజల మాట అక్షర సత్యం అని ఆయన తెలిపారు. ఈ సభ సక్సెస్ తో కాంగ్రెస్ పార్టీ పై ప్రజలలో ఎంత వ్యతిరేకత ఉందో తేటతెల్లం అవుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం కి బిఆర్ఎస్ పార్టీ పాలన రావాలని కేసీఆర్ మళ్లీ రావాలని ప్రజల ఆకాంక్ష నెరవేరే రోజులు దగ్గర లో ఉన్నవి అని దానికి అనుగుణంగా బి ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరు ఈ రజతోత్సవ సభ సక్సెస్ కొరకు కృషి చేయాలని కోరారు.

## దోమలను నిర్మూలించి మలేరియాను అరికడదాం : డిఎంహెచ్ఓ డా. వెంకటి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: దోమలు ప్రజల ఆరోగ్యానికి ప్రధాన శత్రువులని,దోమలద్వారా భయంకరమైన మలేరియా,డెంగ్యూ,మెదడు వాపు,బోదకాలు,చికెన్ గున్యావంటి వ్యాధులు వ్యాప్తిస్తాయని డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి అన్నారు. శుక్రవారం నిర్వహించిన ప్రంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దోమలద్వారా వ్యాపించే వ్యాధులపై,వాటి నిర్మూలనకు తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మురికి కాలువల్లో చెత్తాచెదారం తొలగించి,మురుగునీరు పారేవిధంగా చూడాలని,పనికిరాని సీసాలు,డబ్బాలు,రబ్బరు టైర్లు,వాటర్ కూలర్స్ మరే ఇతర పాత్రలైనా సరే నీరు నిలువ లేకుండా చూడాలని ఆయన చెప్పారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రీధర్,జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు,డిప్యూటీ మీడియా అధికారి ఏ. ఆంజయ్యగౌడ్,ఆరోగ్య విస్తరణ అధికారి ఆంజనేయులు,మలేరియా సిబ్బంది, కార్యాలయ సిబ్బంది,నర్సింగ్,పారా మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఉగ్రదాడిని ఖండిస్తూ సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏఐటీయుసి ఆధ్వర్యంలో హయత్ నగర్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహిల్గాం వద్ద అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు జరిపిన దారుణ దాడిని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ), అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తీవ్రంగా ఖండించాయి. ఈ దుర్ఘటనలో 26 మంది సామాన్య పౌరులు, అందులో తెలుగువారు మరియు ఇతర రాష్ట్రాల భారతీయులు మరణించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నాయి. ఈ దాడికి నిరసనగా సీపీఐ హయత్ నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లతో కలిసి హయత్ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ హయత్ నగర్ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్‌లో శాంతి నెలకొందని భావించి పర్యాటకులు వేసవి సెలవుల కోసం వెళ్లిన సమయంలో, భారతీయ సైనికుల వేషధారణలో వచ్చిన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరపడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ ఘటన మన దేశ భద్రతా వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపుతోందని, ఉగ్రవాదులను బహిరంగంగా ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, బొంగు అరుణ్ కుమార్ గౌడ్, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు రమావత్ సక్రు నాయక్, మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు కర్నే సుజాత కొప్పుల సరిత, హయత్ నగర్ మండల ఏఐటీయూసీ కార్యదర్శి గోల్కొండ నాగరాజు, బిఓసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మందుల కృష్ణ,శాఖ కార్యదర్శులు సౌజన్య, శివ జ్యోతి, సౌజన్య, సుశీల, సరిత, ప్రజానాట్యమండలి హయత్ నగర్ మండల కార్యదర్శి జ్యోతి, పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## శృతిలయ-ఉగాది విశిష్ట పురస్కారాల ప్రదానం



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ, శృతిలయ ఫౌండేషన్,ఆదర్శ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో సాంస్కృతిక వేడుక ఉగాది విశిష్ట పురస్కారాల ప్రదానం సభ జరిగింది.కోలేటిదామోదర్‌గుప్త(తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ ఛైర్మెన్)సభాధ్యక్షత వహించారు.,తెలంగాణ శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఓలేటి పార్వతీశం,రఫీ,రామకృష్ణ.టి(.శోభన్‌బాబుసేవాసమితి),గీత(గీతాఆర్ట్స్) ఓలేటి ఓలేటి రంగమణి,ఎంవీరమణారెడ్డి -అతిథులుగా హాజరయ్యారు. పురస్కార గ్రహీతలు వీరే- కేఎస్ కుమార్ డబ్బింగ్ కళాకారులు,డా.రోజాకుషీ సినీనటి,గార్లపాటి భువన,డా.శృతి, శ్రీరంగం కార్టూనిస్టు,టీవీనటి మహతి,బొప్పన నరసింహారావు (స్నేహమిత్రపురస్కారం),గాయకుడు శరత్(మెలోడికింగ్ వెంకట్రావ్ పురస్కారం),ఆర్యన్ -శేఖర్ (ఉగాది విశిష్ట పురస్కారం) -పురస్కారాలను ప్రదానం చేసారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ బౌద్ధనగర్‌లో శాంతియుత ర్యాలీ




సీతాఫలమండి, మేజర్ న్యూస్: జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్ లోజరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ సాయి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో బౌద్ధ నగర్‌లో శాంతియుత ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ ఘటనలో 29 మందికి పైగా మరణించడం జరిగిందని. పాకిస్తాన్ జమ్మూ కాశ్మీర్ లో ప్రేరేపిస్తున్న ఉగ్రదాడులను భారత్ సమర్థవంతంగా ఎదుర్కొని తగిన బుద్ది చెపుతుందని ఉగ్రదాడికి పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, కనకట్ల హరి, భాస్కర్ గిరి, శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవానికి ప్రజలంతా తరలిరావాలి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 25): భారత రాష్ట్రసమితి ఆవిర్భావం సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించే రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ శ్రేణులంతా తరలిరావాలని కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ పిలుపునిచ్చారు. ఈమేరకు రజతోత్సవానికి ప్రజలను సమీకరించే కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని గ్రామాలు, తాండాలలో ఇంటింటికి తిరిగి మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి దశరథ్‌నాయక్‌కు అపూర్వ స్వాగతం లభిస్తున్నది. ఈసదర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభకు కల్వకుర్తి నియోజకవర్గంలోని 212 తాండాల నుండి ప్రతి గిరిజన సోదర సోదరీమణులందరు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. తెలంగాణలో మళ్లీ కేసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేంతవరకు తమ పట్టును విడబోమని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాకముందు తాండాలకు గుర్తింపు ఉండేది కాదని, కనీసం గుక్కెడు మంచినీళ్లు తాగుదామన్నా కూడా దొరకని పరిస్థితి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత గిరిజనులకు ప్రత్యేక గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందని అన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ : ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజల గొంతుకై పుట్టిన పార్టీ బిఆర్ఎస్ అని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ మాత్రమే అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీన వరంగల్ ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన జరగనున్న "చలో వరంగల్" 25వ రజతోత్సవ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ లకు చెందిన కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈనెల 27వ తేదీ ఆదివారం రోజున వరంగల్లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల ఏర్పాట్లపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షతపై మన నాయకులు, పెద్దలు కేసీఆర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి 2001 లో టిఆర్ఎస్ పార్టీని స్థాపించారని అన్నారు. పార్టీ స్థాపించిన వాటి నుంచి ఎన్నో అవమానాలను తట్టుకుంటూ తెలంగాణ వానిని వినిపిస్తూ తెలంగాణ ప్రజల గొంతుకై పాలకులతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానేత కెసిఆర్ అని అన్నారు. స్వరాష్ట్రాన్ని సాధించిన 10 ఏళ్లలోనే అభివృద్ధి, సంక్షేమాలతో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అభివృద్ధి చేసి సస్యశ్యామలం చేసిన ఘనత బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి భారీ భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లేలా అందరం సమన్వయం చేసుకుంటూ బయలుదేరి వెళ్లి చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ డిప్యూటీ మేయర్, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిదులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని గృహకల్ప కాలనీకి నీటి కటకట



నిజాంపేట్ మేజర్ న్యూస్ :హైదరాబాదు హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో ఉన్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో రాజీవ్ గృహకల్ప కాలనీలో మున్సిపల్ వాటర్ మూడు రోజులకు ఒకసారి ఐదు రోజులకొకసారి ఒక డ్రమ్ము వాటర్ సరఫరా అవుతుంది. చాలీచాలని నీళ్లతో ప్రజానీకం తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.

అయినా అటు అధికారులకు ఇటు నాయకులకు కనీసం చీమకుట్టినట్టు చలనం కూడా లేదు. ప్రజల సమస్యను అర్థం చేసుకొని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రనాయక్ స్థానిక సమస్యల గురించి తెలుసుకొని సంబంధిత వాటర్ డిపార్ట్మెంట్ అధికారులను పిలిపించి కాలనీలో నెలకొన్న వాటర్ సమస్యని పరిష్కరించాలని నిజాంపేట్ మేనేజర్ హరితతో శుక్రవారం మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మనిషికి రోజుకు 130 లీటర్ నుండి 150 లీటర్ల నీరు సరఫరా కావాలి. కానీ కుటుంబ సభ్యుల్లో నలుగురు, ఐదుగురు ఉంటే మూడు నుండి ఐదు రోజుల వరకు ఒకే ఒక డ్రమ్ము అంటే 250 లీటర్లు నీరు ఐదు రోజులకు ఐదుగురికి ఏ రకంగా సరిపోతుంది ఒకసారి మీరే ఆలోచించండి అని అధికారులను ప్రశ్నించారు.

స్పీకర్ సెక్షన్ కి రావలసిన మంజీరా వాటర్ ట్యాంకర్ల ద్వారా ప్రైవేటు అపార్ట్మెంట్లో వారికి ఒక ట్యాంకరు మూడు నుండి ఐదు వేల రూపాయలకు చొప్పున బయట పంపిస్తున్నారు తప్పా ప్రజానీకానికి పంపించడం లేదు ఇది ఎంతవరకు కరెక్ట్ అని నిలదీసారు. కాలనీకి సరిపడా నీరు ఇవ్వకపోవడం కాలనీ ప్రజలు చేసుకున్నటువంటి దురదృష్టమా? టిఆర్ఎస్ పార్టీకి ఓటేసిన అందుకు శాపము? అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పై అధికారులతో మాట్లాడి అక్రమంగా ప్రవేట్ అపార్ట్మెంట్లకు ట్యాంకర్ల ద్వారా అక్రమ రవాణా ద్వారా తరలిస్తున్న నీటిని ఆపి పేద ప్రజలకు నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ట్యాంకర్ల ద్వారా ఇక్కడ పేద ప్రజలకు ఫ్రీగా నీరు పోపిస్తున్నారో చూపియాలన్నారు. మేనేజర్ హరిత సనుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి రెండు రోజులలో మీకు సరిపడా వాటర్ సప్లై చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్తమ్మ, రాధమ్మ, తులసి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కృష్ణ ప్రధాన కార్యదర్శి చందు, రమేష్, కృష్ణవేణి, వెంకటేశ్వరమ్మ, వెంకన్న, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘరానా చైన్ స్నాచర్‌ను పట్టుకున్న బేగంపేట్ పోలీసులు

## నిందితుడినుంచి సుమారు 8 లక్షల బంగారు అభరణాల స్వాధీనం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మధ్యాహ్నం సమయంలో ఇంటి తలుపులు తెరుచుకుని నివసిస్తున్న వృద్దులు నివసిస్తున్న ఇళ్ళను టార్గెట్ చేసుకుని,అద్దెకు ఇల్లు కావాలంటూ మాయమాటలుచెప్పి,చాకచక్యంగా ఆ ఇంట్లోనున్న వృద్ధుల మెడలోనున్న బంగారు అభరణాలను,ఇళ్ళల్లో చోరీలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ఘరానా చైన్ స్నాచర్‌ను బేగంపేట్ పోలీసులు శుక్రవారం అరెస్టుచేసి,అతనివద్దనుంచి సుమారు 8లక్షల విలువైన బంగారు అభరణాలను,ఓ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని చైన్ స్నాచర్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ తిరుపతికి చెందిన పాపాని క్రాంతికుమార్(32),దురవ్యాసనాలకు బానిసై,చైన్ స్నాచింగ్,ఇళ్ళలోకిదూరి చోరీలకు పాల్పడడం అలవాటుగా మార్చుకున్నాడు. ఇతనిమీద పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో 14 కేసులు నమోదు అయినట్లు డి.సి.పి. తెలిపారు. ఇతన్ని పట్టుకునేందుకు తమ పోలీసులు 300వరకు సి.సి.టి.వి. ఫుటేజీలను పరిశీలించి, ధర్యాప్తును వేగవంతంచేసి,ఏట్టకేలకు తమ పోలీసులు నిందితుడిని అరెస్టుచేసి, అతనివద్దనుంచి 8తులాల బంగారు అభరణాలు,ఓ సిబిజడ్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు.ఈ కేసును ఛేధించడంలో బేగంపేట్ డివిజన్ ఏ.సి.పి.పర్యవేక్షణలో బేగంపేట్ డి.ఐ.,గోపాలపురం డి.ఐ., బేగంపేట్ ఇన్‌స్పెక్టర్ ఎంతో కీలక పాత్రను పోషించారని ఆమె చెప్పారు.

# బస్తి సమస్యలను పరిష్కరింప చేస్తా

## పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రారెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో నెలకొని ఉన్న ప్రతి సమస్యను స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. బస్తీలోని బి.బ్లాక్ రోడ్ నెంబర్ 1 , 2 లలో భూగర్భ డ్రైనేజీ పెండింగ్ పనులు, సి.బ్లాక్ రోడ్ నెంబర్ 5 లో మంచినీటి కొరత ఏర్పడడంతో శుక్రవారం సంబంధిత అధికారులకు సమస్యను వివరించగా వారు ఆయా ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు . త్వరలోనే భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను , మంచినీటి సమస్యను పరిష్కరింప చేస్తామని బస్తి వాసుల సమక్షంలో తెలిపారు. కార్యక్రమంలో జలమండలి అధికారి సతీష్ తో పాటుగా రవీందర్ రెడ్డి. చింటూ. బస్తీ నేతలు ఆడెపు ప్రభాకర్, ప్రకాష్, నరసింహ, బాల , నరసింహ, రాజేందర్, రమేష్, మనోజ్, సుబ్బారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడి హేయమైన చర్య

## దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి : జస్టిస్ బి. చంద్రకుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాశ్మీర్ పెహల్గామ్‌లో జరిగిన హత్యాకాండ కు నిరసనగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని హస్తినాపురం సెంట్రల్‌లో సీనియర్ సిటిజన్స్ గురువారం రాత్రి కొవ్వొతులు వెలిగించి మృతులకు నివాళులర్పించారు. ఇది అత్యంత క్రూరమైన చర్య అని, ఇది మానవత్వానికి తీరని మచ్చ దోషులను కటినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ బి. చంద్రకుమార్, ఎన్వి సుబ్బరాయుడు, ఎస్. సాంబయ్య, కొండారెడ్డి, విఠల్, రాజలింగం, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబండ్లగూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయంలో డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా అడిషనల్ డైరెక్టర్ జనరల్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ సూరజ్ దామోజీ పటాభాజే, డా. ఎన్.సిద్ధోజీరావులు పాల్గొని,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నిర్వహించిన పాత్ర గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా జి.ఎస్.ఐ. ఏస్సీ,ఏస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఆదర్ల మహేష్, మాజీ రీజినల్ సెక్రెటరి మధిర సత్యనారాయణ,డి.డి.జి.లు,ఎల్.పి. సింగ్,ఎం.ఎన్.ప్రవీణ్,ఎస్. ఎన్.పాత్ర, ఆజయ్ నిర్వాన్,కె. వి. మారుతి,ఎస రవి,లింగ్యా,బి. శ్రీనివాసరావు, ఆర్.అరుణ్‌కుమార్,బి. ప్రభాక ర్,ఎం.శ్రీనివాసులు,జి. ప్రకాష్‌రావు బి.నరేష్ డి.దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులపై ఉగ్రావాదుల దాడులు పిరికిపంద చర్య : ఈసిఐఎల్ వాకర్స్ అసోసియేషన్

## దాడులకు నిరసనగా ఈసిఐఎల్ నుంచి కాప్రా సర్కిల్ వరకు కొవొత్తుల ర్యాలీ




కాప్రా, మేజర్ న్యూస్: జమ్ముకాశ్మీర్ పహల్ గామలో పర్యాటకులపై తీవ్రవాదులు దాడులు చేయడం పిరికిపంద చర్య అని ఈదాడులను తీవ్రంగా ఖండిస్తున్నమని ఈసిఐఎల్ మైదానం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిదులు అన్నారు. మంగళవారం సహల్ గామలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా మృతుల ఆత్మకు శాంతి చేకురాలని శుక్రవారం సాయంత్రం ఈసిఐఎల్ కూడలీలోని అంబేత్కర్ విగ్రాహం నుంచి జీహెచ్ఎంసి కాప్రా సర్కిల్ కార్యలయం వరకు ఈసిఐఎల్ మైదానం వాకర్స్ అసోయేషన్స్ అధ్వర్యంలో కొవొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో పాల్గొన్న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిదులు మాట్లాడుతూ భారత్ను నేరుగా ఎదురుకోలేని కొన్ని ఉగ్ర దేశాలు తీవ్రవాదులను ఉసిగొల్పుతున్నరని అన్నారు. భారత ప్రభుత్వం ఉగ్రవాదులకు సరైన బుద్ధి చెబుతుందని అన్నారు. ఇలాంటి దాడులు మల్లి జరగకుండ కేంద్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈసిఐఎల్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిదులు బోదాన్ లక్ష్మి నారాయాణ, వరికుప్పల నర్సింహ్మా, ఎం. బాలరాం, వెంకటచారీ, చంద్రరెడ్డి, సి.శ్రీనివాస్,ఎం శ్రీనివాస్, సహదేవ్, బాలజీ, నర్సింహ్మాగౌడ్, మనోహర్ రెడ్డి వాకర్స్ గ్రూప్, 10కె రన్నర్స్ గ్రూప్ ప్రతినిదులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

# ఉగ్రదాడిని ఖండిస్తూ...మౌలాలిలో ముస్లింల ర్యాలీ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పహల్గామ్ ఉగ్రవాద దాడిలో అసువులు బాసిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని పలువురు ముస్లింలు కోరారు. శుక్రవారం మౌలాలిలో స్థానిక ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ..ఉగ్రవాదులు పర్యాటకులపై చేసిన దాడిని పిరికి పందల చర్య అన్నారు. ఈ దుశ్చర్యను భారతదేశం మొత్తం ముక్త కంఠంతో ఖండిస్తుందన్నారు. భారతదేశం శాంతికాముఖ దేశమన్నారు.విభిన్న మతా లు, కులాలు, భాషల సమూహం ఉన్నా కానీ దేశంపైన దాడి జరిగితే, దేశం మొత్తం ఏకమై భారత సైన్యానికి నైతిక మద్దతుగా నిలుస్తుం దన్నారు. ఈ ఘటనకు కారకులైన దుండ గులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని వారు కోరారు.

# పర్యాటకులపై ఉగ్రదాడిని ఖండిస్తూ బీజేపీ నేతల నిరసన



కాప్రా, మేజర్ న్యూస్: పహాల్గామ్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ శుక్రవారం హెచ్.బి కాలనీ మీర్ పేట్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఇంద్రనగర్ చౌరస్తా నుంచి శివాజీ సర్కిల్ లో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏనుముల. మహేష్ కుమార్, బంగి. లక్ష్మణ్, భాస్కర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు వి. సందీప్ యాదవ్, గోపాల్ చారీ, సూర్యప్రకాష్, రాజు, నరేష్ యాదవ్, మణికంఠ, సాయి, పవన్ గౌడ్, మహేష్, జంగిటి. శ్రీనివాస్, కిషోర్, సాయి, కృష్ణ యాదవ్, విష్ణు, విక్రాంత్ పాల్గొన్నారు.

# ఓదేలా సినిమా డైరెక్టర్, నిర్మాతలను శిక్షించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వంశరాజ్ కులస్తులను పిచ్చకుంట్ల పేరిట సినిమాలో అవమానించిన ఓదేలా – 2 సినిమా యాజమాన్యాన్ని చట్టపరంగా శిక్షించాలని తెలంగాణ నవోదయం పార్టీ అధ్యక్షుడు శివశంకర్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో పార్టీ కార్మిక సంఘం నాయకుడు మల్లేష్ వంశరాజ్ తో కలిసి ఆయన మాట్లాడారు. వంశరాజ్ కులాన్ని తక్కువ చేస్తూ తిట్టుగా సినిమాలో చిత్రీకరించిన నిర్మాత మధు, డైరెక్టర్ అశోక్ లను చట్టపరంగా శిక్షించాలన్నారు. ఈ ఘటనపై అత్తాపూర్ పోలీస్స్టేషన్లో నాలుగు రోజుల క్రితం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. దీనిపై బీసీ కమిషన్ లో సైతం ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. బీసీ( ఏ )సీరియల్ నెంబర్ 18 లో ఉన్న వంశరాజ్ కులస్తులను, పిచ్చకుంట్ల కులం పేరిట అవమానించడం తగదన్నారు. ఇకపై ఎవరు అవమానించిన చట్టరీత్యా శిక్షింపబడతారని ఆయన హెచ్చరించారు.

# ఉగ్రదాడి పాల్పడిన వారిపై కఠినంగా శిక్షించాలి : ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జమ్ము కాశ్మీర్ పహల్గామ్లో ఉగ్రదాడిలో మరణించిన బాధితుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలి అని.. అలాగే ఇంతటి క్రూరమైన చర్యలకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కాశ్మీర్లోని పహల్గామ్లో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ అల్విన్ కాలనీ డివిజన్ లోని మహంకాళి నగర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో సతీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్లో భాగంలో ఈ సామూహిక హంతకులు తమ మానవత్వం లేని చర్యలకు వారి ప్రాణాలతోనే మూల్యం చెల్లించాలన్నారు. మన దేశంలో ఉగ్రవాదానికి స్థానం లేదు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనమంతా ఐక్యంగా నిలబడదమన్నారు..ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజయ శిఖరాలు అధిరోహిస్తున్న శరణ్యకు అభినందనలు..

**-437 మార్కులతో మెరిసిన శరణ్య - శాస్త్ర విజ్ఞానానికి అంకితమైన ప్రతిభావంతి -తల్లిదండ్రుల కలలకు అర్థం పలికిన శరణ్య ఇంటర్ లో స్టేట్ సెకండ్ ర్యాంక్ తో శుభాకాంక్షలు వెల్లువ..**





కాప్రా, మేజర్ న్యూస్:మేడ్చల్ జిల్లాలోని ప్రైవేట్ కళాశాలలో బైపీసీ గ్రూపులో 437/440 మార్కులతో అద్భుతమైన విజయాన్ని సాధించిన గుమ్మడిదల్ల శరణ్య తన ప్రతిభను చాటింది.కుషాయిగూడ ( జమ్మిగడ్డ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రమాదేవి కూతురు ..గుమ్మడిదల్ల శరణ్య ఇద్దరు వైద్యుల ఇంట పుట్టిన శరణ్య చదువులోనూ చక్కని రికార్డు నెలకొల్పింది. తల్లిదండ్రులు డా.రాఘవేంద్ర, తల్లి డా.రమాదేవి చూపించిన మార్గంలో ముందుకెళుతూ.. శరణ్య తన కృషితో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించింది.ఈ గర్వకారణమైన విజయాన్ని కుటుంబ సభ్యులు హర్షధ్వనులతో జరుపుకున్నారు. నానమ్మ-తాతయ్య లలిత ,నరేందర్, అమ్మమ్మ- తాతయ్య గర్గుల విజయ , సీతారామచారి, సోదరుడు దత్తాత్రేయ, సోదరి శార్వాణి కుటుంబ సభ్యులందరూ శరణ్యను అభినందిస్తూ వారి కుటుంబానికి గర్వకారణమైన గా పేర్కొన్నారు.

# రజతోత్సవాలను జరిపే అర్హాత కేసిఆర్కు లేదు

**తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నేతలు వెల్లడి**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అమరులను, ఉద్యమకారులను పార్టీ కార్యకర్తలను మోసం చేసిన కెసిఆర్ కు పార్టీ రజితోత్సవాలను జరిపే అర్హాత లేదని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తానీ యాదిగిరి అన్నారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి, కోశాధికారి చంద్రన్న ప్రసాదు, యాదగిరి లతో కలిసి ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీని టిఆర్ఎస్ పార్టీగా మార్చిన మూడేళ్లకు 25 ఏళ్ల పేరిట రజితోత్సవాలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజల రక్తాన్ని తాగిన కేసీఆర్ కుటుంబానికి సభ పెట్టే అర్హాత లేదని అన్నారు. కెసిఆర్ కుటుంబంలో ప్రతి ఒక్కరూ లక్ష కోట్లకు పైగా సంపాదించారని అన్నారు. తమ పాలనలో తెలంగాణ వనరులు కొల్లగొట్టాడని ఆవేదన చెందారు. కమీషన్ల కోసం కాలేశ్వరాన్ని కట్టి చెంచా నీరు కూడా ప్రజలకు ఇవ్వలేదని. టిఆర్ఎస్ పాలనలో 70 ప్రధానంగా రాజకీయాలు నడిచాయని, కుంభకోణాలు జరిగాయని చెప్పారు. ప్రజలు టిఆర్ఎస్ ను వీడి తెలంగాణను కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సేవ్ తెలంగాణ, లీవ్ బి ఆర్ ఎస్ అంటూ ప్ల కార్డులను ప్రదర్శించారు.

# అన్ని రంగాల్లో ఏ.ఐ దే ఆదిపత్యం..




సోమాజిగూడ /మేజర్ న్యూస్: నేడు అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చాలా ముఖ్య భూమిక పోషిస్తున్నదని లెక్చరర్ పవన్ అన్నారు. 'భవిష్యత్ అంతా ఏఐతో నిండి ఉంటుందని, విద్యార్థినిలు ఏఐ ఇంటర్ నుండే అలవర్చుకొని ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. ఎల్లారెడ్డిగూడ నాగార్జుననగర్కాలనీ శారదా మహిళా కళాశాలలో ఇంటర్, డిగ్రీ కోర్సుల్లో ఏఐని ఎలా నేర్చుకోవాలో, పలు విషయాలు తెలుసుకోవడానికి ఏఐ ఎలా ఉపయోగపడుతుందో, ఏఐ విశిష్టతను తెలియజేశారు. ఇంటర్, డిగ్రీ కోర్సుల్లో ఏఐని కూడా భాగం చేసుకొని విద్యను సులభతరం చేసుకోవాలని కళాశాల పిన్సిపాల్ భాస్కర్ పేర్కొన్నారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో లెక్చరర్స్ మాధవి, అంజన, శ్రీవల్లి పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట నుంచి వరంగల్ సభకు ఉప్పెనలా కదలాలి

**- బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కొంపల్లి, మేజర్‌న్యూస్ః ఆదివారం వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు జగద్గిరిగుట్ట నుంచి బీఆర్ఎస్ శ్రేణులు ఉప్పెనలా కదిలి రావాలని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ సాయిబాబా కళ్యాణ మండపంలో నిర్వహించిన "ఛలో వరంగల్" రజతోత్సవ వేడుకల సమీక్షా సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఛలో వరంగల్ కార్యక్రమ ఏర్పాట్లపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ఇచ్చే ప్రతీ పిలుపుకు స్పందిస్తూ ఐకమత్యంగా నాయకులు, కార్యకర్తలు ఒక్కతాటిపై ఉంటూ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరోమారు ఛలో వరంగల్ సభకు భారీ సంఖ్యలో బయల్దేరి వెళ్లి రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ ఛైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు పాపులు గౌడ్, పాపిరెడ్డి, దాసు, బ్రహ్మానంద చారి, శశిధర్, జైహింద్, అజం, యాదగిరి, మహేందర్, విఠల్ ముదిరాజ్, శంకర్, రాజేష్, తిరుపతి, ప్రభాకర్, ఆంజనేయులు, పరశురాం, ముంతాజ్ అలీ, సాజిద్, దినేష్, గోపాల్, హనుమంత్, కురుమారెడ్డి, పాపిరెడ్డి, సంపత్ రెడ్డి, విగ్నేష్, రామరాజు, మహేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరాగౌడ్, ప్రధాన కార్యదర్శి శాంతి, మహిళా నాయకురాలు మంజుల, జ్యోతి, లక్ష్మి, వరలక్ష్మి, కార్యకర్తలు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రజితోత్సవాలలో బీఆర్ఎస్‌కు బీసీని అధ్యక్షుడిగా ప్రకటించాలి

- 27న కేసీఆర్ జనజీవన స్రవంతిలోకి వస్తుండు
- బీసీలకు అధ్యక్ష పదవి ఇస్తేనే మీటింగ్ కు వస్తారు
- బీఆర్ఎస్ పేరిట టిఆర్ఎస్ రజితోత్సవాలు ఎలా చేస్తారు
- 25 ఏళ్ల సంబరాలా.. మూడేళ్ల సంబరాల తేల్చాలి
- బీసీల రాజకీయ పాలసీ ప్రకటించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ పేరిట టిఆర్ఎస్ రజితోత్సవాలు ఎలా చేస్తారని, బీఆర్ఎస్ పుట్టి మూడేళ్లయితే 25 ఏళ్ల రజితోత్సవాలు ఏమిటని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఈ రజతోత్సవాలలో పార్టీ అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలరాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కెసిఆర్ కు రెండు పేజీల బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ లేఖలో కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీని తూర్పార బట్టారు. కాంగ్రెస్, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలు సహా ఆ పార్టీ అధ్యక్షులుగా బీసీలను ప్రకటిస్తే, పార్టీ పెట్టిన 25 ఏళ్లలో ఏనాడు టిఆర్ఎస్ పార్టీకి బీసీని అధ్యక్షుడిగా ప్రకటించలేదని ఎద్దేవా చేశారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి కేసిఆర్ కు, తన పార్టీ రాజ్యాంగమైన సామాజిక న్యాయం పాటించడం తెలవదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీనా, ప్రాంతీయ పార్టీనా తేల్చాలని అన్నారు. జాతీయ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ అయితే తెలంగాణ రాష్ట్రానికి బీసీ వ్యక్తిని అధ్యక్షుడిని చేయాలన్నారు. కెసిఆర్ తన పదేళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను మోసం చేశాడని అన్నారు. ఏనాడు కూడా మందకృష్ణ, గద్దర్ లాంటి వ్యక్తులకు గౌరవం ఇవ్వని కెసిఆర్ సభకు బలహీన వర్గాల వారు ఎందుకు రావాలని అన్నారు. తమ పార్టీకి బీసీని అధ్యక్షుడిగా, బీసీని సీఎంగా ప్రకటిస్తేనే రాష్ట్రంలో బీఆర్ఎస్ మనుగడ సాగిస్తుందని ప్రకటించారు. బీసీలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ సభలో బీసీల రాజకీయ పాలసీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ.. కెసిఆర్ ని నమ్మేస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని అన్నారు. తన పదేళ్లలో ప్రగతి భవన్ కు ప్రవేశం లేకుండా పాలించాడని అన్నారు. కవిత బీసీల పేరిట డ్రామాలు ఆడుతుందని దేవా చేశారు. భవిష్యత్తులో కెసిఆర్ ను రాజ్యాధికారం దరిదాపులకు రానివ్వమని అన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కుర్మా ,గౌడ జన హక్కుల పోరాట కమిటీ అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, కల్లుగీత సంఘాల కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, బీసీ సమాఖ్య అధ్యక్షులు దుర్గయ్య, నగేష్, బుర్ర సోమేశ్వర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ జీపీఎఫ్ ఆదాలత్‌తో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం : పి.ఏ.జి. చందా పండిత్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న పెన్షన్,జి.పి.ఎఫ్. ఫైనల్ విత్ డ్రాయల్ కేసుల సత్వర పరిష్కారానికి పెన్షన్ ఆదాలత్‌ను నిర్వహించి పరిష్కరించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిత్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అకౌంటెంట్ జనరల్ ఏ అండ్ ఈ కలెక్టరేట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెన్షన్ ఆదాలత్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టితోకల్సి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్ డిజిటలైజేషన్ ప్రక్రియ ఆరు నెలల్లో పూర్తి కానున్నదని,ఆదిశగా పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్లు,జి.పి.ఎఫ్. అందజేతలో ఏమైనా సందేహాలు ఉంటే ఆదాలత్‌లో నివృత్తి చేసుకోవాలన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ పత్రాలు అందిన వెంటనే అట్టి పత్రాలను పరిశీలించిన పిదప మంజూరు ఉత్తర్వులు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప దురిశెట్టి ప్రసంగిస్తూ పింఛన్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కుఅని,పదవి విరమణ చేసిన రోజున ఉద్యోగులకు పెన్షన్ ఉత్తర్వులు అందేలా చూడాలని ఆయన అన్నారు. పెన్షన్ ఆదాలత్ ను ఏర్పాటుచేసి,పెన్షన్ సమస్యలను ఏప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పదవీ విరమణ చేసిన వారి పెన్షన్ పత్రాలు, జి.పి.ఎఫ్. ఫైనల్ పత్రాలను సత్వరమే క్రమ మార్గంలో ఏ.జి.కి పంపించాలని ఆయన సూచించారు. హైదరాబాద్ జిల్లా రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాఅని అన్ని శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు అందుబాటులో ఉండడంతో పెన్షన్లకు సంబంధించిన ప్రక్రియలు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. అనంతరం ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్‌తోకల్సి పెన్షన్ మంజూరు పత్రాలు,జి.పి.ఎఫ్. ఫైనల్ విత్ డ్రావల్ ప్రొసిడింగ్స్‌లను పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అందజేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ అభయ్ సోనార్కర్,డి.టి.ఏ. జాయింట్ డైరెక్టర్ ప్రావీణ్య,వివిధ శాఖల అధికారులు,కలెక్టరేట్ అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

**- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి**







హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్, కాస్మోపాలిటన్ కాలనీ, వినాయక మండపం వద్ద అంతర్జాతీయ మలేరియా దినోత్సవ నేపథ్యంలో ఎన్టమాలజీ శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి ప్రజలు రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాట్లాడుతూ మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇంటి లోపల చెట్ల తొట్లను, సంపు లల్లో నీటిని నిల్వ ఉంచకూడదని, అదే విధంగా మన ఇంటి ముందర పైపుల ద్వారా నీటిని వదలడంతో ఏదో ఒక ప్రాంతంలో నీరు నిలిచి అందులో దోమలు ఉత్పత్తి అవుతాయని తద్వారా దోమకాటుకు మలేరియా, డెంగ్యూ తదితర రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ మాధవరెడ్డి, ఏఈ రవీంద్రారెడ్డి, కాస్మోపాలిటన్ కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీనరసింహ, ఎన్టమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్ర వాదులను తరిమి కొడదాం భారత ప్రభుత్వానికి మద్దతు నిద్దాం

- పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళులు అర్పించిన పతంజలి యోగా సాధన సేవా సమితి
- ఉగ్ర దాడి హేయమైన చర్య - మానవత్వానికి తీరని మచ్చ
- పతంజలి యోగ సాధన సమితి, వాకర్స్ అసోసియేషన్ బ్యాంబో ట్రీ పార్క్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃగత మూడు రోజుల క్రితం కాశ్మీర్ పహల్గామ్ మైదానంలో అమాయక పర్యాటకులను దారుణంగా చంపినందుకు ఉగ్రవాద ఘటనను నిరసిస్తూ పతంజలి యోగా సాధన సమితి బ్యాంబో ట్రీ పార్క్ వనస్థలిపురం - యోగా, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి వనస్థలిపురంలోని బ్యాంబు ట్రీ పార్క్ వద్ద యోగా సాధకులు, వాకర్స్ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మంగళవారం రోజున ఉగ్రవాదులు పాశవికంగా కాల్పులు జరిపి అమాయక ప్రజలను దారుణంగా చంపడం ఉగ్రవాదుల పైశాచికత్వానికి నిదర్శనమన్నారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది మానవాళిపై జరిగిన దాడి అని ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చ్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా గంగం శివశంకర డిమాండ్ చేశారు. ఘటనలో చనిపోయిన మృతులకు సంతాపం తెలియజేస్తు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగం శివశంకర్, యోగ గురువు శ్రీనివాస్, డాక్టర్ శూలపాణి, మోహన్‌రావు, మురళి, మిట్టకంటి సత్తిరెడ్డి, కృష్ణ, రాజు, రాములు, ఆంజనేయులుగౌడ్, శేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ధర్మారెడ్డి, వినోద్‌గౌడ్, మాధవి, వినోద, రమా, తిరుమల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.